నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 289 | గురువారం,12 మార్చ్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## ఫిరాయింపులను ప్రోత్సహించేలా అసెంబ్లీ స్పీకర్ తీర్పు: బండి సంజయ్




ఢిల్లీ, **వాస్తవ తెలంగాణ:** ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత పిటిషన్‌ను డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో... శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంతకంటే పాపమని అన్నారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినా అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు (బుధవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు.

**ప్రజాస్వామ్యానికే చేటు..**

గాంధీభవన్‌లో సంసారం చేస్తూ...కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటని బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి.. ఆ పార్టీలోకి ఆహ్వానించింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు ఇచ్చారని ఆగ్రహించారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. శాసనసభ స్పీకర్... స్వతహాగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించ కూడదని హితవు పలికారు.

**ఆ బాధ్యత ప్రజలదే..**

ప్రజాస్వామ్యవాదులారా ఇప్పటికైనా నోరు విప్పాలని బండి సంజయ్ కోరారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో అనర్హత పిటిషన్‌పై అక్కడి అసెంబ్లీ స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని ప్రస్తావించారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెల్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## ప్రజలు ఎంతవరకు సహిస్తారు?: ఎంపీ ప్రియాంకా గాంధీ



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** సామాన్య ప్రజలు ఇంకా ఎన్నిరోజులు అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదలను బరాయించాలని కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ ప్రియాంకా గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని, కానీ మోడీ సర్కార్ అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. ప్రజలు ఎంతవరకు సహిస్తారు? ధరలు పెరిగాయి, నిరుద్యోగం పెరిగింది, పరిస్థితిని చూడండి, కేవలం వారి(బీజేపీ) విధానాలు, పథకాల వల్లనే. పార్లమెంటులో చర్చ జరిగి ఉంటే బాగుండేది, కనీసం ప్రజా ప్రాముఖ్యత ఉన్న సమస్యలపై చర్చించాలని పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడారు.

## మెహందీ.. సందడి!

వేడుకలో విరోష్ జంట జోష్ ఫొటోలు విడుదల చేసిన రష్మిక 8

## ఆ సంస్కృతి మీరే మొదలు పెట్టారు.. కేటీఆర్‌కు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్




హైదరాబాద్,**వాస్తవ తెలంగాణ:** తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో రాజకీయ ఫిరాయింపులకు బీజం వేసింది కేసీఆర్ కాదా? గతంలో ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకోవడమే కాకుండా, ఏకంగా మంత్రులను చేసిన చరిత్ర మీది కాదా? అని ప్రశ్నించారు. **5లో..**

## అమెరికాలో రిలయన్స్ భారీ పెట్టుబడి



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** అమెరికా ఇంధన రంగంలో ఒక చారిత్రాత్మక అధ్యాయం మొదలైంది. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా, అమెరికాలో మొట్టమొదటి కొత్త ఆయిల్ రిఫైనరీని నిర్మిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్లే పోర్ట్ వద్ద నిర్మించబోయే ఈ భారీ ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్ ఇండస్ట్రీస్' భాగస్వామిగా ఉండటం విశేషం. ఈ ప్రాజెక్టు విలువ సుమారు 300 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 25 లక్షల కోట్లు). ఇది అమెరికా చరిత్రలోనే అతిపెద్ద డీల్ అని ట్రంప్ అభివర్ణించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయాన్ని ప్రకటిస్తూ.. "భారతదేశంలోని మా భాగస్వాములకు, అక్కడి అతిపెద్ద ప్రైవేట్ ఇంధన సంస్థ రిలయన్స్‌కు ఈ భారీ పెట్టుబడి పెట్టినందుకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. 'అమెరికా ఫస్ట్ రిఫైనింగ్' అనే సంస్థ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత స్వచ్ఛమైన రిఫైనరీగా నిలుస్తుందని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో (ఇరాన్ యుద్ధం నేపథ్యంలో) చమురు సరఫరాకు ఆటంకాలు కలుగుతున్న సమయంలో, ఈ కొత్త రిఫైనరీ అమెరికా ఇంధన భద్రతను బలోపేతం చేయడమే కాకుండా, వేలాది మందికి కొత్త ఉద్యోగాలను కల్పిస్తుందని ఆయన చెప్పారు.

## యువరాజుకి ఏమీ తెలీదు: ప్రధాని మోదీ



తిరువనంతపురం, **వాస్తవ తెలంగాణ:** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.


## సీఎంను కలిసిన బీర్ల అయిలయ్య

### సీఎం రేవంత్ రెడ్డికి లక్ష్మీనరసింహస్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, **వాస్తవ తెలంగాణ:** హైదరాబాదులోని లోక్ సభ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని , తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



## ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి: కేటీఆర్



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. "ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి. ఇది ప్రజల తీర్పును అవమానించడమే. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ" అని కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఫిరాయింపులపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం: మంత్రి సీతక్క



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ:** బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై మంత్రి సీతక్క స్పందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేటీఆర్.. ముందు క్షమాపణలు చెప్పి మాట్లాడాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకున్నారని.. మండలి చైర్మన్ పదవి లాగేసుకున్నారని గుర్తుచేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నీతి మంతుడైనట్టు మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ తన పరిధి మేరకే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 'బీఆర్ఎస్ తీసుకుంటే అభివృద్ధి కోసం.. కాంగ్రెస్ తీసుకుంటే ప్రజాస్వామ్యంపై దాడా' అంటూ మంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలని అంటూ మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే బీఆర్ఎస్: టీపీసీసీ చీఫ్**

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే బీఆర్ఎస్ అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫిరాయింపుల గురించి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. స్పీకర్ తన అధికార పరిధిలోనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కేటీఆర్, హరీష్ రావు ఏం మాట్లాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసిందే బీజేపీ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందనే ప్రజలు ఆశీర్వదిస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ పనులను పరిశీలించిన జగ్గారెడ్డి..



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** బైపాస్ రోడ్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచన సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ కోసం జరుగుతున్న పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ వరకు నడుచుకుంటూ వెళ్లి పనులు జరుగుతున్న తీరును నిర్మాణ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో ఇంటి వద్ద మూల పై సర్కిల్ రానున్న నేపథ్యంలో అక్కడ ఉన్న చెట్లను, నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా తొలగించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి మొదలుకుని బసవేశ్వర విగ్రహం వరకు జరుగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలని, రోడ్ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు ఉండకూడదని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు..

# నల్ల పోచమ్మ తల్లి కృపతో అభివృద్ధి మార్గంలో పయనిద్దాం

- సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన దేవాలయం ఏర్పాటు
- ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** నల్ల పోచమ్మ తల్లి కృపతో ప్రజలంతా అభివృద్ధి మార్గంలో పయనించాలని సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ఒకటవ వార్డు దాసరిగడ్డలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సొంత నిధులతో నూతనంగా నల్ల పోచమ్మ దేవాలయాన్ని ఏర్పాటు చేయించారు. ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ దేవాలయాన్ని నిర్మించినట్లు తెలిపారు.దేవాలయ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో పాటు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మార్చి 11 నుండి 14 వరకు దేవాలయంలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే విగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, బోనాల ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులు కుటుంబ సమేతంగా ఉత్సవాలకు హాజరై నల్ల పోచమ్మ తల్లి కృపను పొందాలని పిలుపునిచ్చారు.

# వేసవిలో తాగునీటికి ప్రత్యేక చర్యలు

- 8వ వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం 8వ వార్డులో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ గత కొన్ని నెలలుగా సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి చర్యలతో ప్లాంట్‌కు మరమ్మత్తులు చేపట్టి తిరిగి ప్రారంభించేలా ఏర్పాట్లు చేశారు. బుధవారం వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వార్డు కౌన్సిలర్లు, నాయకులు, ప్రజల సమక్షంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేసవిలో పురపాలక సంఘం పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తుపాకుల రాధిక, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, గోకర్ నిర్మల గౌడ్, మద్ది సోనీ రెడ్డి, నాయకులు రుక్మారెడ్డి, జయశంకర్ గౌడ్, వెంకట్రాం రెడ్డి, తుపాకుల రాజు, హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి, నాయకులు, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లో ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి ....




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంబేద్కర్ నగర్‌లోని జామా మసీద్-ఎ-మొహమ్మదియా వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి .జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్, కయ్యూమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ కా తోఫా కిట్లను పంపిణీ చేసిన కె యం ప్రతాప్...




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గల కుతుబ్ షాహి మసీద్ (అహ్లె సున్నత్వాల్ జమ్మత్) లో, రంజాన్ పండుగ సందర్భంగా, మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్లను ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ మసీద్ (అహ్లె సున్నత్వాల్ జమ్మత్) కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులు మమ్మద్ ముజీబ్, సయ్యద్ షమీముల్లా, ప్రధాన కార్యదర్శి ఫారూఖ్ షేక్, కోశాధికారి మమ్మద్ రియాజ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ, మసీద్ కమిటీ సభ్యులు షేక్ రఫీ ఉల్లా, మమ్మద్ అహ్మద్, మహ్మద్ ఆసిఫ్, మమ్మద్ మెహమూద్, మమ్మద్ షాబాజ్, మహమ్మద్ ఫర్మాన్,ఎస్ఆర్. భాషా, మమ్మద్, పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాధుల ప్రాంగణాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి కోరుతూ

జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన నల్ల జై శంకర్ గౌడ్...




To
The Deputy Commissioner,
Jeedimetla Circle,
Cyberabad Muncipal Commissioner.

Date: 11/03/2026

Subject: Request for Sanction of Minimum Facilities in Graveyards – Quthbullapur Division 286

I, Nalla Jay Shanker Goud, would like to bring to your kind notice the poor condition of graveyards located in the former 132 Jeedimetla Division, which after bifurcation is now known as Quthbullapur Division 286.

At present, the graveyards in this division are lacking basic and essential facilities. There is no proper cleanliness or maintenance being carried out. The washrooms available in the premises are not usable due to poor condition and lack of upkeep. Additionally, there is no proper water facility for the public. Although a borewell was previously installed, it is currently not functioning.

These issues are causing serious inconvenience to the public who visit the graveyards for last rites and remembrance of their loved ones. Graveyards are sensitive public spaces and should be maintained with dignity and minimum civic amenities.

Therefore, I respectfully request your office to kindly:

- Sanction necessary funds immediately for providing minimum basic facilities in all graveyards of Quthbullapur Division 286.
- Repair or restore the existing borewell and ensure continuous water supply.
- Renovate and maintain washrooms so that they are usable for the public.
- Ensure regular cleanliness and maintenance of the graveyard premises.
- Undertake plantation drives and develop greenery within the graveyard areas.
- Initiate these works under the 100 Days Programme implemented by the Telangana Government.
- Call for tenders at the earliest and execute the works without delay.

Providing these basic facilities will greatly help the residents and ensure that the graveyards are maintained in a respectful and hygienic condition.

I sincerely request you to look into this matter urgently and take necessary action at the earliest.

Thanking you.

EE maintenance

Yours sincerely,

Nalla Jay Shanker Goud
BJP Official Spokesperson
Medchal Urban District
Phone: 9032040888

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**కుత్బుల్లాపూర్ డివిజన్ 286 పరిధిలోని సమాధుల ప్రాంగణాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బుధవారం నల్ల జై శంకర్ గౌడ్ జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పులి బాలరాం మరియు కేశవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సమాధుల ప్రాంగణాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై ఉన్నాయని తెలిపారు. అక్కడ సరైన పరిశుభ్రత లేకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా సమాధుల వద్ద ఉన్న వాష్‌రూమ్‌లు దెబ్బతిన్న పరిస్థితిలో ఉండి ప్రజలు ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాయని, తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ ప్రస్తుతం పనిచేయకపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రియమైన వారి అంత్యక్రియలు నిర్వహించడానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, సమాధుల ప్రాంగణాలు గౌరవప్రదమైన ప్రదేశాలు కావడంతో అక్కడ కనీస పౌర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా సమాధుల వద్ద బోర్‌వెల్‌ను మరమ్మత్తు చేసి తాగునీటి సౌకర్యం కల్పించడం, వాష్‌రూమ్‌లను పునరుద్ధరించడం, సమాధుల ప్రాంగణంలో క్రమం తప్పకుండా పరిశుభ్రత నిర్వహించడం, మొక్కలు నాటడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యక్రమం కింద ఈ పనులను వెంటనే ప్రారంభించి టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి బాలరాం, ప్రముఖ న్యాయవాది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్ - 1లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్-01 కమిషనర్ , డిప్యూటీ కమిషనర్ పరిధిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా 6వ రోజు (11/03/2026) సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ లు మరియు రోడ్డు డివైడెర్స్ వద్ద శుభ్రం చేయడం జరిగింది అని సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి తుమ్మల

ఖమ్మం, మార్చి 11 **వాస్తవ తెలంగాణ:** వచ్చే డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి గారిని తీసుకువచ్చి భూదాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ప్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి

30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూలి గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఫిరాయింపుల సంస్కృతి మొదలుపెట్టిందే బిఆర్ఎస్ పార్టీ

## కథలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు

**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 11 : ఫిరాయింపుల సంస్కృతిని మొదలుపెట్టిందే బిఆర్ఎస్ పార్టీ అని కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇవ్వడంపై విమర్శిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర స్థాయి నాయకులను ఉద్దేశించి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులను మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అన్న విషయాన్ని బహుశా బిఆర్ఎస్ నాయకులు మరిచిపోయి ఉన్నట్టున్నారన్నారు. నూరు ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయిన చందంగా బిఆర్ఎస్ నాయకుల వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. గతంలో తెలంగాణలో ఈ పార్టీ ఆ పార్టీ అన్న భేదం లేకుండా అన్ని పార్టీల నుండి ముప్పై ఎనిమిది నుండి ముప్పై తొమ్మిది ఎమ్మెల్యేలను చేర్చుకొని ప్రతిపక్షమే ఉండొద్దని అనైతిక దుర్మార్గపు కుట్రపూరిత రాజకీయం చేసి, దానిపైన ఎవరైనా ప్రశ్నిస్తే మా పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి మా పార్టీలో చేరుతున్నారని, దానిని మేము వద్దంటామా అని నిస్సిగ్గుగా చెప్పిన నాయకుడు కేసీఆర్ అన్నారు. అలాంటి కేసీఆర్ ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితమయ్యాడే తప్ప ప్రజా సమస్యలపై శాసనసభలో గానీ నియోజకవర్గంలో గాని మాట్లాడిన పాపాన పోలేదన్న విషయం వారు గుర్తుంచుకోవాలని తెలిపారు. వారు



అంటున్న పది మంది ఎమ్మెల్యేలు తమ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేకనే పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలసి తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవాలన్న సదుద్దేశంతోనే వారు కాంగ్రెస్ తో సన్నిహిత్యంగా ఉన్నారే తప్ప పార్టీ వీడలేదని వారు చెబుతున్న వినకుండా కనీసం వారిని తమ నాయకత్వంపై నమ్మకం కలిగించేలా చేయకుండా ఎంతసేపు పార్టీ ఫిరాయించారు.. అనర్హత వేటు వేయాలనే నినాదమే తప్ప ఆ గెలిచిన ఎమ్మెల్యేలను తమ నాయకత్వంపై నమ్మకం కలిగేలా చేసుకోలేని అసమర్థ నాయకత్వాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ మీడియా ముందుకు వచ్చి ఇలా బహిరంగంగా రాహుల్ గాంధీని సైతం విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. అందుకు అతని ప్రధాన ఉద్దేశం రాష్ట్ర మీడియాతో పాటు జాతీయ మీడియాలో కూడా తన పేరు వినబడాలనే చిల్లర ఉద్దేశంతోనే తప్ప మరి ఇంకోటి లేదని తెలిపారు. చివరిగా మాట్లాడుతూ ఎవరు చేసుకున్న కర్మ వారిని విడిచిపెట్టదని, అనిన విధంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇప్పుడు అదే వారికి శాపంగా మారి పార్టీ మనుగడానే ప్రశ్నార్ధకంగా మార్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే వేళ్లపై లెక్కించే రోజుల్లోనే బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని కానీ మేము అలాంటి పార్టీ ఫిరాయింపులకు విరుద్ధం కాబట్టే ఇప్పటికైనా మీ పార్టీ మనుగడలో ఉందని ఇకనైనా ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకొని తమ పార్టీ సభ్యులకు తమ నాయకత్వంపై నమ్మకాన్ని పెంచే పనులు చేయాలని హితవు పలికారు.

# కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11: ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక , రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి అభినందించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్స హించడం అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భేటీ బచ్చ భేటీ పద్ధ, ప్రధాన మంత్రి ఉజజ్వల యోజన, సుకన్య సమారిద్ధి యోజన వంటి పథకాలు మహిళల సాధికారతకు దోహదపడుతున్నాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి నాయకత్వ పాత్రలు పోషించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, వ్యవస్థాపకత , సామాజిక సేవ వంటి విభిన్న రంగాలలో ప్రతిభ కనబర్చిన మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళల హక్కులు, భద్రత , అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ప్రమీల, బిచ్కుంద మున్సిపల్ చైర్పర్సన్ సీమా సెట్కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, డిపిఆర్ఓ తిరుమల, డీఎం రమ్య, ఐసిడిఎస్ సిడిపిఒలు, సూపర్వైజర్లు, అడిషనల్ డీఆర్డిఓ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యురాలు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్, బాల రక్షాభవన్ అధికారి ప్రవంతి, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్, సఖి సిబ్బంది కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఆ సంస్కృతి మీరే మొదలు పెట్టారు..

# కేటీఆర్‌కు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీపై విమ్మలు చేసే ముందు బీఆర్ఎస్ గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్సీ దయాకర్ అన్నారు. జాతీయ స్థాయి నాయకుడైన రాహుల్ గాంధీపై కేటీఆర్ చేస్తున్న సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ..' పార్టీ ఫిరాయింపులు తెలంగాణలో మొదలు పెట్టింది కేసీఆర్. జాతీయ స్థాయి నాయకుడైన రాహుల్ గాంధీపై కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగినవి కావు. ఎక్కడో ఉన్న రాహుల్ గాంధీ ముచ్చట మీకెందుకు. ఒకప్పుడు ఎమ్మెల్యేలను మీ పార్టీలో చేర్చుకొని ఏకంగా మంత్రులను చేసిన సంస్కృతి మీది. మీ నాయకత్వం నచ్చకనే 10 మంది బయటికి వచ్చారు. కడియంతో పాటు పది మంది ఎమ్మెల్యేలను ప్రాధేయపడి మీ పార్టీలోకి ఆహ్వానించు. హరీష్ రావు, కేటీఆర్ మధ్య అంతర్గత గొడవ వల్ల పార్టీలో ఉండలేక పోతున్నామని మీ పార్టీ నేతలు చెబుతున్నారు. మీ పార్టీపై ఎవరికీ నమ్మకం లేదు.. బయటికి వెళ్లిన వాళ్లను మళ్లీ మీ పార్టీలో తెచ్చుకోగలరా? గతంలో కాంగ్రెస్ శాసన సభ పక్షాన్ని(ఙ్రా) బీఆర్ఎస్‌లో విలీనం చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నావు. ఇప్పుడు నువు మాట్లాడే వాళ్ళు కాంగ్రెస్, తెలుగుదేశం నుండి నీ పార్టీలోకి వచ్చిన వాళ్ళు కాదా..! ప్రజలకి ఇబ్బంది ఐతే స్పందించే గుణం ప్రతిపక్షాలకి ఉండాలి..! అబద్ధపు రాజకీయ ప్రచారాలు కాదు' అని అన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు... మంచిదే..

- అలాగే కేసులు ఎత్తివేయండి
- భూదాన భూములపై శ్వేత పత్రం ప్రకటించండి
- మిగతా లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వండి
- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భద్రు నాయక్



ఖమ్మం అర్బన్, మార్చి11 **వాస్తవ తెలంగాణ**:: ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను గుర్తించి , వెలుగుమట్ల లోని భూదాన భూముల లబ్ధిదారులకు ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వడమంచి నిర్ణయం , అలాగే భూదాన భూముల అంశంలో అరెస్టు కాబడ్డ వారందరి పైకేసులు ఎత్తివేసి , భూదాన భూముల మొత్తం వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలని , మిగతా లబ్ధిదారులకు సైతం ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్‌బుధవారం ఒక ప్రకటనలోడిమాండ్ చేశారు. పి భూదాన భూముల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని , మిగతా లబ్ధిదారులకు కూడాఇక్కడే ఇళ్ల స్థలాలు ఇ చ్చి న్యాయం చేయాలని కోరారు. వారంతా పేదలు , నిజమైన లబ్ధిదారులు గా భావించారు కాబట్టే అధికారులుఆ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనినిర్ణయించుకున్న విషయంస్పష్టంగా అర్థం చేసుకుంటే మరి కేసులు ఎందుకు ,ఆందోళనలు ఎందుకు కూల్చివేతలు ఎందుకు జరిగాయో వివరించాలని తెలిపారు. ఇతరచోట్ల నుండి వచ్చిన లబ్ధిదారులకు వారి సొంత ప్రాంతాలలోనే ఇళ్లస్థలాలు కేటాయిస్తా మనడం సమంజసంగా లేదన్నారు. వారికి కూడా ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూదాన బోర్డు చైర్మన్ చెప్తున్నదానికి విరుద్ధంగా అధికారులు భూదాన భూముల లెక్కలను తగ్గించి చెప్పటం వెనుక కుట్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. 62 చిల్లర ఎకరాల స్థలాన్ని 31 ఎకరం వరకుకుదించి,ఇదే భూదాన భూమి మొత్తం అనడం భావ్యం కాదన్నారు. అసలు వెలుగుమట్ల లోఅది కారులు పేర్కొంటున్న సర్వే నెంబర్లను అనుసరించి మొత్తం భూదాన భూమి ఎంత ఉందని , ప్రవేట్ భూమి ఎంత ఉంది ప్రభుత్వ భూమి ఎంత ఉంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నే కాకుండా మొత్తం రాష్ట్రవ్యాప్తంగా భూదాన భూమి ఎంత ఉంది ఎవరెవరి చేతులలో ఎంత భూమి ఉందో ఎవరెవరు ఆక్రమించుకున్నారు ప్రభుత్వమే తన అవసరాలకు ఎంత ఉంచుకున్నది అనే అంశాలపై సమగ్ర వివరాల ను అందించేందుకు గాను శ్వేతాపత్రంప్రకటించాలని డిమాండ్ చేశారు. తెల్లారుజానే అమానుషంగా ఇళ్లు కూల్చి వేత ఘటనలో మద్దతు ప్రకటించిన వారి పై , ప్రశ్నించిన వారి పై , పాత్రికేయుల పై కేసులు నమోదు చేయడం అన్యాయం , వెంటనే కేసులు చేయడంతో పాటు ఈ ఉదంతంలో అతి ఉత్సాహం చూపించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాళ్లకత్వ గ్రామంలో గల్లి గల్లి తిరిగి సమస్యలు తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ నకీర్తి జనార్ధన్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి



**వాస్తవ తెలంగాణ:** మార్చి 11 జిన్నారం మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి "సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ గ్రామంలో పర్యటించారు. 10, 12, 20వ వార్డు లో కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ పూజారి ప్రమోద రాజు ప్రవీణ్ నాయక్ ప్రజలతో కలిసి ప్రతి వీధిని సందర్శించి గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఇబ్బందులను స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లు మాట్లాడుతూ రాళ్లకత్వ గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపాలిటీ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, బేలి కృష్ణ, నాగరాజు, మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది స్థానిక నాయకులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయ భూమిని కాపాడండి మంత్రి అడ్లూరి, కలెక్టర్ సత్యప్రసాద్ లకు కోరుట్ల ఎమ్మెల్యే విజ్ఞప్తి




**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 11 : కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఎండోమెంట్ భూమిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 1492 లోని సుమారు 3.17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమి ఎండోమెంట్ శాఖ పరిధిలో ఉందని, అట్టి భూమిని దేవాలయ అభివృద్ధి, ఆలయానికి సంబంధించిన అవసరాల కోసం ఉపయోగపడాల్సి ఉండగా, కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. దేవాలయానికి చెందిన విలువైన భూములపై ఇలాంటి ఆక్రమణలు జరగడం ఆలయ పరిపాలనకు నష్టం కలిగించడమే కాకుండా భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ, ఎండోమెంట్స్ అధికారులతో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ఆ భూమి సరిహద్దులను స్పష్టంగా గుర్తించి (డిమార్కేషన్ చేసి), జరిగిన ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ లను కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరగకుండా తగిన రక్షణ చర్యలు కూడా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి దేవాలయ ఆస్తిని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# అచ్చంపేట 13వ వార్డ్‌లో పారిశుద్ధ్య కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 11): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం) కింద, బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీ 13వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పట్టణ ప్రాంతాల్లో మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు, సిబ్బంది కు సూచించారు. అదనపు కలెక్టర్ చేసిన సూచనలు చేశారు. వలపట్ల ప్రాంతంలోని పరిశుభ్రత, చెత్త నిర్వహణ, కసరత్తులు, మరియు ఇతర పారిశుద్ధ్య చర్యల్లో ముందడుగు వేయడానికి మార్గదర్శకంగా ఉంటాయని గుర్తించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. వారంతా ప్రజలకి సౌకర్యం కల్పించే విధంగా వలపట్ల ప్రాంతాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచే దిశగా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజల్లో పారిశుద్ధ్య పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా, పట్టణ ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా, సురక్షితంగా ఉండేలా చూడాలని అధికారులకు అదనం కలెక్టర్ సూచించారు.

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్



**వాస్తవ తెలంగాణ:**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11. సూర్యాపేట జిల్లా 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన--2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసు, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ గంజాయిని పట్టివేత మరిపెడ సి.ఐ. రాజ్ కుమార్ గౌడ్






**వాస్తవ తెలంగాణ:** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో రాజీవ్ సెంటర్ వద్ద నలుగురు వ్యక్తులు, ఒక మైనర్ బాలుడు మొత్తం 5 గురు వ్యక్తులు విశాఖపట్నం ఆరకు నుండి అక్రమంగా గంజాయిని తీసుకొని రహస్యం గా గంజాయి ని అమ్ముదామని రాజీవ్ సెంటర్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు మరిపెడ ఎస్.ఐ. టీ .కోటేశ్వరరావు వారి సిబ్బంది తో కలసి వారినీ పట్టుకొని అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గంజాయిని, ఎన్. ఎస్. 160 వైట్ కలర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు . ఇట్టి కేసు లోని నిందితులు మరిపెడ కు చెందిన లునవత్ ప్రవీణ్ , బోడా కార్తీక్ , బాణోత్ శివ గార్ల మండలానికి చెందిన మూడు అభిషేక్ ఒక మైనర్ బాలుడు ఉన్నారు . తదుపరి మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ నిందితులను విచారించి, చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సి.ఐ రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు గంజాయి వంటి మాదక ద్రవ్యాల దూరంగా ఉండాలని సి.ఐ. రాజ్ కుమార్ గౌడ్ కోరారు ఇట్టి గంజాయి నీ పట్టుకోవడంలో పాత్ర పోషించిన మరిపెడ సిబ్బంది ఉమ మహేశ్వర రావు , సాయి కిరణ్ , నరేష్ , శ్రీనివాస్ , గణేష్ , నాగేశ్వరరావు ను సి.ఐ. అభినందించారు.

# పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్....



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు....మరికొన్నిటిని జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# దమ్మాయిగూడ డివిజన్ లో పలు సమస్యలపై ఎంఎం.జెసి కి వినతి పత్రం అందించినా పండాల అనురాధ యాదగిరి గౌడ్..



To,
The Zonal commissioner
Malkajgiri Zone
Medchal Dist
Telangana State,

Date: 11-03-2026

Sub: Dammaiguda 4th Division Several Problems Regd

Respected Sir,

I Pandala Anuradha Goud, Ex Sarpanch & Ex 12 Ward Member at Dammaiguda, We bring few problems in our area dammaiguda as follows:-

1. several damages of road from Nagaram to Dammaiguda,
2. Sanitation work pending at total dammaiguda area
3. Street dogs creating problems to the colony people
4. Mosquito's fogging need immediately
5. Maruthi Nagar to near Balakrishna Reddy House more drainage problem burning issue
6. HMWS&SB water problem for Dammaiguda Municipality.

Please look in to the problems and solve as early as possible

Thanking you Sir,

Your Truly
P. Anuradha
P.Anuradha
Ex Sarpench,
Ex Councilor Dammaiguda
Ph:9866703939

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION INWARD No: Date: MALKAJGIRI ZONE



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ 4వ డివిజన్‌లోని వివిధ పౌర సమస్యలకు సంబంధించి మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్‌కు మాజీ కౌన్సిలర్ పండాల అనురాధ యాదగిరి గౌడ్ 4వ డివిజన్ దమ్మాయిగూడ కాలనీలలో పలు పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదు చేశారు.ఆ లేఖలో నాగరం మరియు దమ్మాయిగూడ మధ్య దెబ్బతిన్న రోడ్లు, పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య పనులు, వీధి కుక్కల బెడద, దోమల ఫాగింగ్ ఆవశ్యకత వంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే మారుతి నగర్‌లోని బాలకృష్ణారెడ్డి హౌస్ దగ్గర తీవ్రమైన డ్రైనేజీ సమస్య తీవ్రతరంగా ఉందని మరియు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ క్రమం తప్పకుండా నీటి సరఫరాను చేయాలని , పై సమస్యల పరిష్కారానికి త్వరగా పూర్తి చేయాలని, పి. అనురాధ యాదగిరి గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చత్రపతి శివాజీ వర్ధంతి కి నివాళులు అర్పించినా ఎన్బిఎంఐ ప్రతినిధులు...



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మహావీరుడు ఛత్రపతి సంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని దర్శించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సంభాజీ మహారాజ్ గారు దేశం మరియు ధర్మం కోసం చేసిన మహత్తర త్యాగాలు, ఆయన చూపిన అపారమైన ధైర్యసాహసాలను స్మరించుకుంటూ భావోద్వేగంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీఎంఐ మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు (న్యాయవాది) రవి రాజ్ రాథోడ్, అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది మురళి నాయక్ పాల్గొని ఛత్రపతి సంభాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంభాజీ మహారాజ్ ధైర్యం, త్యాగం మరియు స్వాభిమానానికి ప్రతీక అని, ఆయన ఆశయాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలకు ఉచిత దరఖాస్తు..



**వాస్తవ తెలంగాణ న్యూస్/** మచ్చ బొల్లారం లో సురేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారికి ఎలాంటి రుసుము తీసుకోకుండా ఓటర్ కార్డ్ ఈశ్రామ్ కార్డ్ ఆధార్ కార్డ్ మరియు ఇతర సదుపాయాలను పూర్తిగా ఉచితంగా దరఖాస్తు చేయుచున్నారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుంటూ సమాజానికి మా వంతు కృషి చేస్తున్నామని ప్రభుత్వాల పథకాలు కొందరికి అవగాహన లేక వాటిని ఉపయోగించుకోవడంలేదని అటువంటి వారిని గుర్తించి వారి ఇంటి దగ్గరికి వెళ్లి పథకాల ఉపయోగాలు తెలుపుతూ ఉచితంగా దరఖాస్తు చేయుచున్నాము అని తెలిపారు.

# ఇప్పటి దాకా ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క..



**రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గత రెండేళ్లలో పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని.. ఇప్పటిదాకా ఒక లెక్క అని ఇప్పటి నుండి మరో లెక్క అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో గల కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఫేస్ టు కాలనీలో పిల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆధునిక వసతులతో అత్యంత ఖరీదైన ప్రాంతంలో నిరుపేదల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నాడు కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప.. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం 475 కోట్ల రూపాయలు కేటాయిస్తే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఇళ్లల్లో నివాసం ఉండడం లేదంటూ కుంటి సాకులతో ఇళ్ల పట్టాలను రద్దు చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను విక్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మతపరమైన ప్రార్థనా సలాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన అండగా ఉంటుందని.. ఏ సమస్య వచ్చినా పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# రెండో రోజు కొనసాగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు..



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలు రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఎమ్మెల్యే జిఎంఆర్ గారు గూడెం యాదమ్మ గారితో కలిసి స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు పట్టణం వేదికగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యం కుటుంబ నిర్వహణ, ఉద్యోగం వంటి బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా ఉండే మహిళల కోసం క్రీడోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలోని మహిళలందరూ వేడుకల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడోత్సవాల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, విజయ్ భాస్కర్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, హారిక విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండల్‌గూడ నేతాజీనగర్ ఖాజా గారిబే నవాజ్ మసీద్ నందు మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాగ మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, జబ్బర్, షాబుద్దీన్ , అక్రమ్, యాసిన్, సోహియల్, గోరి, పద్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ గాంధీనగర్ లో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించినా. విఠల్ నాయక్..



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఈరోజు కాప్రా డివిజన్లోని గాంధీనగర్ లో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, టి శ్రీహరి, టిల్లు యాదవ్, రాకేష్ యాదవ్,నాగరాజు యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొంతపల్లిలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** బొంతపల్లిలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అగ్నిగుండాలు, స్వామివారి కల్యాణం, రథోత్సవం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఈ పుణ్యక్షేత్రంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కి వాటర్ ట్యాంక్ శుభ్రతను పరిశీలించి వర్కర్లను అభినందించి సన్మానించిన - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**వాస్తవ తెలంగాణ:**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా బుధవారం జిల్లా లోని సదాశివ నగర్ మండలంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాటర్ ట్యాంక్ ఎక్కి తనిఖీ చేసి పరిశుభ్రత పనులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడారు. సదాశివ నగర్ 1వ వార్డు, ఓఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ సామర్థ్యం: 90 కె ఎల్పనిచేసిన కార్మికులు ఎల్లగారి భుచ్చయ్య,పోట్నగారి ప్రవీణ్ లు,పరిశుభ్రత వనులను సమర్ధవంతంగా నిర్వహించిన వారిని జిల్లా కలెక్టర్ అభినందించి వారిని సన్మానించారు. గ్రామాలలో పరిశుభ్రత, తాగునీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకుల శుభ్రతను తరచూనిర్వహించాలని, పంచాయతీ సిబ్బంది , కార్మికులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చందర్, ప్రత్యేక అధికారి సతీష్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు , సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని సదాశివ నగర్ మండలం లోని వ్యవసాయ క్షేత్రం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11: ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పంటలలో నానో యూరియాను డ్రోన్ సహాయంతో పిచికారీ చేయడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులు వేయవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు పంటల దిగుబడి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా ప్రయోజనాలు, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానం గురించి వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# నెల 12వ తేదీన) కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం



**వాస్తవ తెలంగాణ:**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన కళాభారతి లో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు బుధవారం అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఏర్పాట్లను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు గురువారం (ఈ నెల 12వ తేదీన) కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారని ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు అదనపు కలెక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, డీపీఓ మురళీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి, కామారెడ్డి జిల్లా వారి చే జారీ చేయనైనది.

# ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్ల ప్రిన్సిపాళ్లు/హెచ్‌డబ్ల్యూవోలు , కేజీబీవీ ప్రత్యేక అధికారులు వీడియో కాన్ఫరెన్స్





**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11: జిల్లాలో నిర్వహించబడనున్న ఎస్ఎస్సి పరీక్షలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో పరిశుభ్రత (ఫుడ్ హైజినే) , విద్యార్థుల సమగ్ర భద్రత అంశాల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు , వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహార తయారీ, నిల్వ ,పంపిణీ ప్రక్రియల్లో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.విద్యార్థుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలలు ,హాస్టళ్లలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏసీ రెవెన్యూ, ఏసీ లోకల్ బాడీస్, సబ్ కలెక్టర్/ఆర్డీఓలు, డీఈఓ, జెడ్ఓ/డీసీఓ -- టీజీస్వరేస్, ఆర్‌సీఓ/డీసీఓ -- ఎంజేపీటీబీసీరెస్, ఆర్‌సీఓ/డీసీఓ -- టీజీత్వరేస్, ఆర్ఎల్‌సీ -- టీజీమ్రేస్, డీఎస్‌సీడీఓ, డీటీడీఓ, డీబీసీడీఓ, డీఎంవీవో, సూపరింటెండెంట్ హెచ్ తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.అలాగే మండల ప్రధాన కార్యాలయాల నుండి తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, వివిధ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు (టీజీస్వరేన్, ఎంజేపీటీబీసీరెస్, టీజీత్వరేస్, టీజీమ్రేస్), ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్ల ప్రిన్సిపాళ్లు/ హెచ్‌డబ్ల్యూవోలు , కేజీబీవీ ప్రత్యేక అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అజెండా అంశాలైన ఎస్ఎస్సి పరీక్షలు, ఆహార పరిశుభ్రత, విద్యార్థుల సమగ్ర భద్రత అంశాలపై క్షేత్ర స్థాయిలో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేస్తూ విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలకు వెళ్లే ఆటోరిక్షాలలో ఆరు మందికి మించి విద్యార్థులను ఎక్కించరాదని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ విషయంపై ప్రత్యేక దృష్టిసారించి కఠినంగా అమలు చేయాలని సూచించారు.

పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు నిర్దేశించిన పరిమితిని తప్పనిసరిగా పాటించాలని, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో, భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులు కూడా ఈ నియమాలను పాటించేలా డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని కోరారు.నియమాలను ఉల్లంఘించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు -- సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి: ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్






**వాస్తవ తెలంగాణ:**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11:. బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతనూతన కానిస్టేబుళ్లను అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలి విధుల్లో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి.సెక్షన్ ఇన్చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ దిశానిర్దేశం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈరోజు నిర్వహించిన సెక్షన్ ఇన్చార్జిల ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును మెరుగుపరచడం మరియు పర్యవేక్షణను బలోపేతం చేయడంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన సెక్షన్ ఇన్చార్జిలతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి, స్టేషన్లలో పిటిషన్ మేనేజ్‌మెంట్ సకాలంలో జరుగుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి పక్షపాతం లేకుండా పని విభజన జరగాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సెక్షన్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిలో ఏకరూప నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. చట్టంపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే బాధితులకు సమయానికి న్యాయం అందడం అత్యంత ముఖ్యమని ఎస్పీ నొక్కి చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, తక్షణ పరిష్కారం అందించేలా పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విచారణ ప్రక్రియలో పారదర్శకత పాటించినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల గౌరవం మరింత పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిబ్బంది తమ అనుభవాన్ని ఉపయోగించి కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు సరైన మార్గదర్శకత్వం అందించి వారిని ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతిరోజు విధులకు హాజరయ్యే ముందు ఆ రోజు చేయాల్సిన పనులను సరైన ప్రణాళికతో సిద్ధం చేసుకుంటే పని ఒత్తిడి తగ్గి, బాధ్యతలను సమర్ధవంతంగానిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి గారు, పీసీఆర్ సీఐ నరేష్, జిల్లాలోని వివిధ సెక్షన్ ఇన్చార్జిలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరల పంపిణీ




**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 11):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూలు జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా లట్టుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ టి ప్రసన్న ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం వారికి రెండు జతల చొప్పున యూనిఫామ్ చీరలను అందజేస్తుందని తెలిపారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య పని చేసే సమయంలో యూనిఫామ్ ధరిస్తే వారు ఆశా కార్యకర్తలని ప్రజలు సులభంగా గుర్తించి అవసరమైన ఆరోగ్య సేవలను పొందేందుకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. లట్టుపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 22 మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారని, వారికి ప్రతి కార్యకర్తకు రెండు జతల చొప్పున మొత్తం 44 చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ నోడల్ పర్సన్ బాలమణి, హోమియో వైద్యులు డాక్టర్ మేఘనా రెడ్డి, ఆరోగ్య సిబ్బంది శశికళ, వరలక్ష్మి, బుజ్జమ్మ, విజయలక్ష్మి, జ్యోతి, నగేష్, సుమిత్ర, స్వరూప, రాణి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. మంగనూర్, గంగారం, ఎర్రకుంట తండా, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో గల ఆశా కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# మెహందీ.. సందడి!

వేడుకలో విరోష్ జంట జోష్ ఫొటోలు విడుదల చేసిన రష్మిక

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లవ్లీ జంటగా గుర్తింపు సొంతం చేసుకున్నారు విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న. ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. హిందూ , కొడవ సాంప్రదాయ పద్ధతుల్లో ఒక్కటైన ఈ జంట.. తమ పెళ్లి ఫోటోలతో కూడా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు.. తమ పెళ్లి ఫోటోలతో సందడి చేసిన ఈ జంట.. పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను రోజుకొకటి చొప్పున రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మొన్నటికి మొన్న సంగీత్ వేడుకకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈ జంట.. ఇప్పుడు తాజాగా మెహందీ, ప్రధానం వేడుకలకు సంబంధించిన ఫోటోలను ఎక్స్ ద్వారా పంచుకున్నారు. ఇకపోతే రష్మిక మందన్న మెహందీ పెట్టించుకుంటున్న ఫోటో లను తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేస్తూ.."ఇవి మా ప్రధానం, మెహందీ వేడుకలకు సంబంధించిన ఫోటోలు.. ఫిబ్రవరి 25 2026న జరిగిన ఈ సాయంత్రం చాలా పరిపూర్ణంగా మారింది. కానీ చాలా త్వరగా అయిపోయింది. ఇంత అద్భుతమైన సాయంత్రాన్ని సృష్టించిన ప్రతి ఒక్కరికి మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్న . ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ మెహందీ వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



# ఇలాంటి సక్సెస్ ఎంతమందికి దక్కుతుంది..!



సినిమా ఇండస్ట్రీలో గెలుపు ఓటములు చాలా కామన్. ఇండస్ట్రీలో ఎంతో మంది జాతకాలు ఒక్క శుక్రవారం మార్చిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కింది స్థాయి నుంచి వచ్చి స్టార్‌డం దక్కించుకుని టాప్ హీరోలుగా కొనసాగుతున్న వారు టాలీవుడ్‌లో చాలా మంది ఉన్నారు. అందులో రవితేజ ఒకరు అనే విషయం తెల్సిందే. మెగాస్టార్ చిరంజీవి తర్వాత ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఆ స్థాయికి చేరిన హీరో అంటే కచ్చితంగా రవితేజ పేరు ముందు వరుసలో ఉంటుంది. అందుకే చాలా మంది యంగ్ హీరోలు చిరంజీవితో పాటు రవితేజను ఆదర్శంగా తీసుకుని ఇండస్ట్రీకి వచ్చాం అంటూ ఉంటారు. ఇండస్ట్రీలో రవితేజ మొదట్లో చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ను ప్రారంభించిన రవితేజ ఆ తర్వాత నటుడిగా మారి, విలన్ వేశాలు కూడా వేసి హీరోగా మారిన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం అనడంలో సందేహం లేదు.

**రవితేజ కెరీర్ ఆరంభంలో...**

రవితేజ కెరీర్ ఆరంభంలో వచ్చిన ప్రతి పాత్రను చేసేందుకు ఓకే చెప్పేవాడట. అంతే కాకుండా అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసే సమయంలో ప్రతి ఒక్క పని చేసేవారని ఆయన సన్నిహితులు చెబుతూ ఉంటారు. తాజాగా రవితేజకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ప్రముఖ రచయిత కోన వెంకట్ ఆసక్తికర వ్యాఖ్యలను చేయడం జరిగింది. ఇటీవల కోనవెంకట్ తన సొంత బ్యానర్‌లో బ్యాండ్ మేళం అనే సినిమాను నిర్మించాడు. ఆ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో కోన వెంకట్ మాట్లాడుతూ తన కెరీర్ లో రవితేజను చాలా దగ్గర నుంచి చూశాను అని, ఆయన పడ్డ కష్టం, ఆయన ఈ స్థాయికి చేరుకోవడానికి ఎదుర్కొన్న ఇబ్బందులను చూశాను అన్నాడు. అంతే కాకుండా ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అన్నట్లుగా రవితేజ వ్యవహరిస్తాడు అన్నట్లుగా కోన వెంకట్ సదరు ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.

**నిర్మాత కోన వెంకట్ ఒక ఇంటర్వ్యూలో...**

ఇంకా కోన వెంకట్ మాట్లాడుతూ... ఒక సినిమా షూటింగ్ సమయంలో రవితేజ ప్రొడక్షన్ టీం ఏర్పాటు చేసిన భోజనం తింటూ ఉండగా, ఆ సినిమా నిర్మాత వచ్చి ఎవరు పడితే వారు ఇక్కడ తింటున్నారని అసహనం వ్యక్తం చేశాడట. ఆ నిర్మాత చాలా పేరున్న పెద్ద నిర్మాతగా కోన చెప్పుకొచ్చాడు. ఆ సమయంలో రవితేజ మనసు చాలా నొచ్చుకుందట. కట్ చేస్తే కొన్నాళ్లకు రవితేజ పెద్ద హీరో అయ్యాడు. వరుస సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూ నిర్మాతలకు లాభాలను పండించడం మొదలు పెట్టాడు. దాంతో ఆ సమయంలో రవితేజను అవమానిస్తూ మాట్లాడిన ఆ నిర్మాత స్వయంగా రవితేజ కార్‌వాన్ వద్దకు వచ్చి తన బ్యానర్‌లో ఒక సినిమా చేయమని అడిగేందుకు వచ్చాడట. రవితేజకు గతం గుర్తు ఉండి ఉంటుంది, కచ్చితంగా అతడితో సినిమా చేసేందుకు ఒప్పుకోడని తాను భావించాను అని, కానీ రవితేజ అలా చేయలేదని కోన వెంకట్ గతాన్ని గుర్త చేసుకున్నాడు.

**హీరోగా రవితేజ సినిమా...**

గతంలో నిన్ను అవమానించిన ఆ నిర్మాతను ఇప్పుడు పిలిచి డేట్లు ఇవ్వకూడదని మేము అన్నాము. కానీ అప్పుడు రవితేజ మాత్రం నన్ను అవమానించిన నిర్మాత బ్యానర్‌లో సినిమా చేసి, హిట్ కొడితేనే అసలైన సక్సెస్ అన్నట్లుగా చెప్పుకొచ్చాడట. ఆ నిర్మాతకు డేట్లు ఇవ్వడం ద్వారా రవితేజ తన మంచితనం నిరూపించుకున్నాడు. అంతే కాకుండా అసలైన సక్సెస్ ను రవితేజ అనుభవించాడని కోన వెంకట్ చెప్పుకొచ్చారు. కష్టపడే ప్రతి ఒక్కరికీ ఇలాంటి ఒక మంచి విజయం దక్కుతుంది, జీవితంలో ఏదో ఒక రోజు గొప్ప విజయాలు సొంతం అవుతాయని రవితేజ కెరీర్ ను చూస్తే అర్థం అవుతుంది. రవితేజను అవమానించి, ఆ తర్వాత సినిమా చేసేందుకు ప్రయత్నించిన ఆ ప్రముఖ నిర్మాత ఎవరు అని అడిగితే మాత్రం కోన వెంకట్ సమాధానం చెప్పలేదు. మీరు ఏమైనా ఆ నిర్మాత ఎవరు అనేది ఊహించగలరా...?

# నటుడిగా అదే అతి పెద్ద గుర్తింపు!



తెలుగు సినీ పరిశ్రమలో తన ప్రత్యేకమైన నటనతో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. భారత కల్చరల్ అకాడమీ, తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కత్తి కాంతారావు జాతీయ పురస్కారం- 2025 కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు పాల్గొని రాజేంద్ర ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

**5 తరాల హీరోలతో కలిసి పని చేసే అదృష్టం**

అవార్డు స్వీకరించిన తర్వాత మాట్లాడిన రాజేంద్ర ప్రసాద్ నటుడిగా తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో నటుడిగా దాదాపు 48 ఏళ్ల ప్రయాణం సాగిందని, ఈ కాలంలో ఐదు తరాల హీరోలతో కలిసి పని చేసే అరుదైన అవకాశాన్ని పొందినట్లు చెప్పారు. తన కెరీర్‌లో అనుభవించిన ప్రతి క్షణం ఎంతో అమూల్యమని, ప్రేక్షకుల ప్రేమే తనను ఇంత దూరం తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.

**ఎన్టీఆర్, ఏఎన్నార్ కళ్లు.. కాంతారావు తిలకం**

తెలుగు సినిమా చరిత్రలో గొప్ప స్థానాన్ని సంపాదించిన మహానటులు ఎన్టీఆర్, ఏఎన్నార్ గురించి కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. టాలీవుడ్‌కు వారు రెండు కళ్లు లాంటి వారని చెప్పిన రాజేంద్ర ప్రసాద్, కత్తి కాంతారావు టాలీవుడ్ కు తిలకంలా నిలిచారని చెప్పారు. వారి డెడికేషన్, కృషి తర్వాతి తరాలకు మార్గదర్శకమని ఆయన అభిప్రాయపడ్డారు.

**నారదుడు అంటే ఇప్పటికీ ఆయనే గుర్తొస్తారు**

ప్రత్యేకంగా కత్తి కాంతారావు నటనను గుర్తుచేసుకుంటూ ఆయన పలువురు పాత్రల్లో చూపిన ప్రతిభను కొనియాడారు. ముఖ్యంగా లవకుశ సినిమాలో లక్ష్మణుడిగా ఆయన చూపిన నటన ఇప్పటికీ ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరంగా నిలిచిపోయిందని అన్నారు. అలాగే నారదుడి పాత్ర అంటే ఇప్పటికీ చాలామందికి కాంతారావే గుర్తుకు వస్తారని ఆయన వ్యాఖ్యానించారు.

**నాకు ఆ అర్హత ఉంది**

ఇక తన కెరీర్ గురించి మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులు తన సినిమాలను చూసి కొంతసేపైనా జీవితంలోని కష్టాలను మర్చిపోతే, అదే తనకు నటుడిగా లభించిన అతిపెద్ద గుర్తింపని రాజేంద్ర ప్రసాద్ ఎమోషనల్ గా చెప్పారు. ప్రేక్షకుల నవ్వులు, అభినందనలు తన ప్రయాణానికి అసలైన బలమని, ఇలాంటి పురస్కారాలు అందుకోవడం తనకు గౌరవంగా ఉందని, ప్రేక్షకుల ప్రేమతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రేక్షకులు తన నటనలో ఆనందం కనుగొంటున్నంత కాలం తాను నటుడిగా కొనసాగుతానని, అలాంటి ప్రేమ ఉన్నప్పుడు ఇలాంటి పురస్కారాలు స్వీకరించే అర్హత నాకు ఉందని భావిస్తున్నానని ఆయన చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పెళ్లి, విడాకులు.. త్రిష ఏం చెప్పిందంటే?

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తో సీనియర్ హీరోయిన్ త్రిష రిలేషన్ షిప్ లో ఉన్నారనే వార్తలు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో.. త్రిషకు సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు మళ్లీ వైరల్‌గా మారింది. ఆ వీడియోలో త్రిష పెళ్లి, విడాకులు వంటి విషయాలపై తన అభిప్రాయాన్ని వెల్లడించిన తీరు ప్రస్తుతం నెటిజన్ల మధ్య చర్చకు దారితీస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియో 2016లో త్రిష ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలోనిదిగా తెలుస్తోంది. అందులో ఆమె పెళ్లి గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నాకు డివోర్స్ పై నమ్మకం లేదు. ఒకవేళ నేను పెళ్లి చేసుకుంటే, ఆ బంధం డివోర్స్ వరకు వెళ్లకూడదని భావిస్తాను. ఎందుకంటే నా చుట్టూ ఉన్న చాలా మంది పెళ్లైన వారు సంతోషంగా లేరు'' అని తెలిపారు.''చాలా మంది తమ పిల్లలు, కుటుంబ సభ్యుల కోసం ఇష్టం లేని సంబంధాల్లోనే కలిసి జీవిస్తున్నారు" అని త్రిష చెప్పి నట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. ఆమె ఇంకా మాట్లాడుతూ, ''నాకు అలాంటి పెళ్లి అవసరం లేదు. జీవితాంతం సంతోషంగా ఉండే సరైన భాగస్వామి దొరికితే నేను పెళ్లి చేసుకుంటా. అలాంటి వ్యక్తి దొరకకపోయినా నాకు బాధ ఉండదు. సరైన వ్యక్తి కోసం ఎంతకాలమైనా ఎదురుచూడగలను'' అని తెలిపారు.ఆ వ్యాఖ్యలు అప్పట్లో పెద్దగా చర్చకు రాకపోయినా, ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ప్రస్తుతం విజయ్ వ్యక్తిగత జీవితం, ఆయనకు సంబంధించిన విడాకుల వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో త్రిష పాత వీడియోలను మళ్లీ బయటకు తీస్తున్నారు నెటిజన్లు. ఇష్టం లేని వ్యక్తితో కలిసి జీవించడం కంటే సరైన వ్యక్తి కోసం ఎదురుచూడడం మంచిదనే ఆలోచన కరెక్ట్ అంటూ కొందరు నెటిజన్లు త్రిష వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు.మరోవైపు మరి కొందరు మాత్రం ఆమె వ్యాఖ్యలపై విమర్శలు చేస్తున్నారు. ఇక త్రిష వ్యక్తిగత జీవితాన్ని పరిశీ లిస్తే.. 2015లో చెన్నైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వరుణ్ మణియన్ తో ఆమె నిశ్చి తార్థం జరిగింది. ఆ సమయంలో త్రిష పెళ్లి వార్తలు అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. అయితే నిశ్చితార్థం జరిగిన కొన్ని నెలల్లోనే ఆ పెళ్లి రద్దయింది. అప్పుడు ఆ నిశ్చితార్థం ఎందుకు రద్దయిందనే విషయంపై అనేక ఊహాగానాలు వినిపించాయి. ముఖ్యంగా త్రిష సినిమాల్లో కొనసాగాలనే నిర్ణయంపై ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్టు ప్రచారం జరిగింది. అయితే దీనిపై త్రిష లేదా వరుణ్ మణియన్ అధికారికంగా పెద్దగా స్పందించలేదు. ప్రస్తుతం విజయ్ తో త్రిష రిలేషన్ షిప్ రూమర్ల నేపథ్యంలో ఆ పాత నిశ్చితార్థం విషయాన్ని కూడా నెటిజన్లు మళ్లీ ప్రస్తావిస్తున్నారు. ఏదేమైనా.. కొందరు త్రిష వ్యక్తిగత నిర్ణయాలు గౌరవించాలని అంటుండగా, మరికొందరు మాత్రం చర్చలు కొనసాగిస్తున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794